# నేడు శ్రీరాముడి స్తూపావిష్కరణ

లింగాలఘనపురం, డిసెంబర్ 6 : ఉమ్మడి జిల్లాలో మరో భద్రాద్రిగా పేరుగాంచిన జీడికల్ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మించిన శ్రీరాముడి స్తూపాన్ని గురువారం(నేడు) ఆవిష్కరించనున్నట్లు వంశపారంపర్య ఆస్థాన పూజారులు గట్టు రంగాచార్యులు, శ్రీనివాసాచార్యులు తెలిపారు. జీడికల్‌లో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. స్తూప ఆవిష్కరణతోపాటు, జీడికల్‌లో ఏర్పాటు చేయనున్న 108అడుగుల శ్రీరామచంద్రస్వామి విగ్రహం కోసం రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా భూమిపూజ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిబ్బంది కేకే రాములు, భరత్‌కుమార్, మల్లేశ్ పాల్గొన్నారు.


జీడికల్‌లో ఆవిష్కరించనున్న శ్రీరాముడి స్తూపం

## సౌదీలో పీజీ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : జనగామ జిల్లాలో అర్హులైన మైనార్టీ విద్యార్థులు సౌదీ అరేబియాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సయ్యద్ ఇస్మాయిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024విద్యా సంవత్సరానికిగాను వివిధ విభాగాల్లో పీజీ కోర్సులతోపాటు పీహెచ్‌డీ కోసం ఈ నెల 28వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. యూనివర్సిటీ పోర్టల్ అడ్రస్ https://graduatestudies.kau.edu.sa/ content-306-EN-278671లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# స్థల వివాదంపై డీపీవో విచారణ

లింగాలఘనపురం, డిసెంబర్ 6 : మండలకేంద్రంలో పునర్నిర్మిస్తున్న సాయిబాబా గుడి స్థలంలో తలెత్తిన వివాదం విషయంపై డీపీవో రంగాచారి బుధవారం విచారణ చేపట్టారు. లింగాలఘనపురంలోని తహసీల్ కార్యాలయ జంక్షన్ సమీపంలో గత పదిహేనేళ్ల క్రితం సాయిబాబా దేవాలయాన్ని ఆ ప్రాంత కాలనీవాసులు నిర్మించుకున్నారు. ఇటీవల గుడి విస్తరణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో ఆ దేవాలయానికి ఆనుకుని నివాసముంటున్న ఆకుల నరసింహులు తన స్థలంలో గుడివిస్తరణ పనులు చేపడుతున్నారని కోర్టు నుంచి స్టే తీసుకొచ్చి పనులను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో గ్రామస్తులు డీపీవోకు ఫిర్యాదు చేయగా ఆయన బుధవారం విచారణ చేపట్టారు. ఆకుల నరసింహులు స్వాధీనంలో ఉన్న స్థలాన్ని డీపీవో కొలిపించగా, 241గజాలు ఉన్నట్లు తేలింది. అతని స్థలంలో గుడి నిర్మాణ పనులు జరుగడం లేదని తేలడంతో డీపీవో నరసింహులును మందలించారు. కోర్టు స్టే కూడా నవంబర్ 28 వరకే ఉన్నదని, ఆ తదుపరి ఎలాంటి ఉత్తర్వులు లేవని డీపీవో తేల్చి చెప్పడంతో ఆలయ నిర్మాణానికి ఆటంకాలు తొలగిపోయాయి. ఆయన వెంట ఎంపీవో మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, ఆలయ పునరుద్ధరణ కమిటీ బాధ్యులు గవ్వల మల్లేశం, పుల్కరం నాగరాజు, మేడె తిరుమల్, పగిడిపెల్లి ఆంజనేయులు, కుంటి బీమయ్య, ఇటికల చందు, ఆగయ్య, గవ్వల పద్మ, బోయిని దశలక్ష్మి, పుల్కరం భాగ్యమ్మ, వేముల శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.


గ్రామస్తుల నుంచి వివరాలు సేకరిస్తున్న డీపీవో రంగాచారి


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కలిసిన మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి, నాయకులు

## 'పల్లా'ను కలిసిన మేడ్చల్ నాయకులు

జనగామ రూరల్, డిసెంబర్ 6 : జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గా దయాకర్‌రెడ్డి జనగామలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చేల్ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి బాల్దె మహేందర్, నాయకులు పాశం రాజు, మల్లికార్జున్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సింగ్ ఉద్యోగాల కల్పనకు స్క్రీనింగ్ పరీక్ష

జనగామ చౌరస్తా, డిసెంబర్ 6 : జనగామ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా జపాన్‌లో నర్సింగ్ ఉద్యోగాలు కల్పించడానికి గురువారం (నేడు) హైదరాబాద్ విద్యానగర్ (శివం రోడ్) నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్ ట్రైనింగ్‌లో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో 22నుంచి 30ఏళ్ల మధ్య వయసుండి, బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ లేదా జీఎన్ఎం డిప్లొమా పూర్తి చేసిన వారు అర్హులు అని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం www.tomcom.telangana.gov.in వెబ్‌సైట్‌లో లేదా సెల్ నంబర్ 8919047600/ 6302292450/ 9573945684లో సంప్రదించాలని ఉమారాణి సూచించారు.


విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, బుక్స్ అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

## సమాజసేవలో లయన్స్‌క్లబ్‌లు ముందంజ

### మాధాపురంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత

దేవరుప్పుల, డిసెంబర్ 6 : సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ముందంజలో ఉన్నాయని దేవరుప్పుల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి అన్నారు. మాధాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం హెచ్ఎం మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బూత్కూరు అశోక్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు మర్రి పట్టాభిరాంరెడ్డి, గోలి చిన ఉప్పల్‌రెడ్డి, ఈదునూరి రాంచంద్రారెడ్డి, గోలి పెద ఉప్పల్‌రెడ్డి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు గోలి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

# సంపత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేతల నివాళి

బచ్చన్నపేట, డిసెంబర్ 6 : జనగామ జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అకాల మృతిపై మండల బీఆర్ఎస్ నేతలు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా జనగామ మండలం యశ్వంతాపూర్‌లో ఏర్పాటు చేసిన సంతాప సభలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సంపత్‌రెడ్డి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ చైర్మన్‌గా జనగామ జిల్లా ప్రజలకు తన విలువైన సేవలు అందించారని అన్నారు. వివాదరహితుడిగా, సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్న సంపత్‌రెడ్డి అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, దూడల కనుకయ్యగౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, షబ్బీర్, నరేందర్, సిద్ధులు, వినోద్, వెంకట్, కనుకయ్య, రాజు, రవీందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, స్వామి, రాజనర్సు, ముశిని రాజుగౌడ్, ఆజాం, భాస్కర్‌రెడ్డి, మల్లేశం, శ్రీధర్, శశిధర్‌రెడ్డి, వినయ్, చిట్టిబాబు, వేణుగోపాల్ స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కేశిరెడ్డిపల్లిలో ఉచిత వైద్య శిబిరం


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ అరవింద్‌రెడ్డి

బచ్చన్నపేట, డిసెంబర్ 6 : గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించేందుకు హనుమకొండ శరత్ సూపర్‌స్పెషాలిటీ కంటి దవాఖాన ముందుకు రావడం అభినందనీయమని జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద్‌రెడ్డి అన్నారు. బుధవారం కేశిరెడ్డిపల్లి గ్రామంలో శరత్ కంటి దవాఖాన హనుమకొండ ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్ అవసరమున్న వారిని గుర్తించినట్లు అరవింద్‌రెడ్డి తెలిపారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోఆర్డినేటర్ వంశీ, సిబ్బంది ప్రవీణ్, సుధీర్, అనూష, గ్రామ కారోబార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


గార్ల పాకాల ఏటిపై వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్

# రాకపోకలు నిలిపి వేయాలి

### ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

గార్ల, డిసెంబర్ 6 : గత రెండు రోజులుగా కురుస్తున్న మిగ్‌జాం తుఫాన్‌తో రాంపురం పాకాల ఏటి వద్ద వరద ఉధృతిని జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్ జీ పాటిల్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గార్ల, రాంపురం, మద్దివంచ, కొత్త తండాతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజల వాహన రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని పోలీసు అధికారులకు సూచించారు. రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్‌తో వాగులల్లో నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ఏ క్షణంలో అయినా వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు. రాకపోకలు నిలిపివేసేందుకు బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో హెల్ప్ లైను నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ సత్యనారాయణ, గార్ల, బయ్యారం సీఐ బాబురావు, ఎస్సై బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

## రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

గార్ల, డిసెంబర్ 6 : మిగ్‌జాం తుఫాన్‌తో వరి పంట పొలాలు, ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని సీపీఐ నాయకులు రాగం రమేశ్ అన్నారు. బుధవారం గోపాలపురం, మద్దివంచ, పోచారం, పినిరెడ్డి గూడెం, పోచారం గ్రామాల్లో తడిసిన వరి పంట పొలాలు, మిర్చి తోటలను సీపీఐ నాయకులు పరిశీలించారు. పంట నష్టం విలువ అంచనా వేసి రైతులకు నష్ట పరిహారమివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 6 : డివిజన్ కేంద్రానికి చెందిన కురుమ సంఘం పెద్దమనిషి అమరాజి పెద్ద బుచ్చయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బుచ్చయ్య కుటుంబాన్ని కురుమ సంఘం జిల్లా నాయకుడు ఒగ్గు రాజు పరామర్శించారు. ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముదిరాజు మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, కడియం యువసేన మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు మారపల్లి ప్రసాద్, చెట్కూరి రవి, గుంటి రాజయ్య, పెద్ది రాజబాబు, చెటుకూరి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత..

స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన రాచర్ల రామయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, బీఆర్ఎస్ యూత్ నాయకుడు కొలిపాక రమేశ్ రామయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.8వేల ఆర్థిక సాయం అందించారు. మాచర్ల రఘురాములు, గ్రామశాఖ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, మంతెన ధర్మారెడ్డి, గాదె పురుషోత్తం, కూరెళ్లి జనార్దన్, గుండె రంజిత్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### లింగంపల్లిలో పరామర్శ..

చిల్పూరు : మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మోతె సాయికిరణ్ (23) ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. సర్పంచ్ ఎద్దునూరి రవీందర్ బుధవారం సాయికిరణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు మానుక నర్సయ్య, మోతె ఎల్లయ్య, మణెమ్మ, బుచ్చయ్య పాల్గొన్నారు.


స్టేషన్‌ఘన్‌పూర్ : ఆర్థిక సాయం అందిస్తున్న మాచర్ల గణేశ్


చిల్పూరు : ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్ రవీందర్